అడల్ట్స్ ఓన్లీ కథ!

మనిషికీ మనిషికీ మధ్య గోడలు, తలుపులు అడ్డుగా నిలవచ్చు. కానీ మనసుకీ మనుసుకీ మధ్య ఉన్న తలపులకి అవి అడ్డుగా నిలుస్తాయా!

**ఆ గదిలో**

భరద్వాజ, భ్రమర.

పెళ్ళయి పదేళ్ళయినా అపశ్రుతులెరుగని సంసార వీణ వాళ్ళది. భరద్వాజకు భ్రమరను మించిన అందగత్తె లేదీ లోకంలో. భ్రమరకు భరద్వాజను మించిన మగాడు లేడీ భూప్రపంచంలో. భరద్వాజ ఎత్తు సరిగ్గా ఐదడుగుల మూడంగుళాలు. భ్రమర సరిగ్గా ఐదడుగులు. ఇద్దరూ పెద్దగా ఎత్తుకాకపోయినా సంసారంలో ఎన్నో ఆనందపుటెత్తులు చవిచూసారు. వాళ్ళకిద్దరు పిల్లలు. వాళ్ళు గాఢనిద్రలో ఉన్నారు. భరద్వాజ, భ్రమరలలోని శృంగార దేవత అప్పుడే సుషుప్తిలోంచి మేల్కొంది. అతనికి ఆమెను ప్రతిరోజూ రాత్రి బర్త్ డే డ్రస్‌లో చూడటం అలవాటు. అతనామె జాకెట్ హుక్స్ తొలగించబోయాడు. వెంటనే ఆమె చూపు తమ గదికీ, తన అక్కాబావా పడుకున్న గదికీ మధ్యనున్న తలుపుమీద పడింది. తలుపు తెరిచే ఉంది. భ్రమరలోని శృంగార వాటిక మూసుకుంది. అతను ఆమెను బతిమలాడాడు. బుజ్జగించాడు. చిరుకోపం నటించాడు. ఫలితం లేకపోయింది. ఆమె అందం ఆ రాత్రికి అడవిగాచిన వెన్నెలవుతుందేమోనని భయపడ్డాడు. ఆమెను మళ్ళీ ఎంతగానో బతిమాలి భంగపడ్డాడు కూడా!


**ఈ గదిలో**

కమలాకర్, సుశీల.

వాళ్ళకీ ఇద్దరు పిల్లలే. వాళ్ళు పగలంతా ఆడుకుని అలసిపోయి ఉండటంతో ఆదమరచి నిద్రపోతున్నారు.

కిటికీలోంచి వీస్తున్న పిల్లగాలుల నాసరా చేసుకుని కమలాకర్ సుశీలలో తనకిష్టమైన విధంగా శృంగార తరంగాల్ని రేపాలన్న ఆలోచనలో ఉన్నాడు.

కానీ పక్క గదిలో చూస్తే భరద్వాజ, భ్రమర. చాలా ఏళ్ళ తర్వాత తమింటికి చుట్టపు



శ్రీధర శ్రీరామకృష్ణ

చూపుగా వచ్చిన తోడల్లుడు, మరదలు.

కమలాకర్ అసహనంగా ఉన్నాడు. అంతక్రితమే బాత్‌రూమ్‌కి పోయినప్పుడు వస్తూ వస్తూ తలుపును దగ్గరగా నెట్టని తన మతిమరుపును, అజ్ఞానాన్నీ శాప నార్ధాలు పెట్టుకుంటున్నాడు. తలుపును దగ్గరగా నెడదామన్న ఆలోచనను సుశీల చెవిలో గుసగుసగా చెప్పాడు. ఆమె ససేమిరా అంది.

పెద్దాళ్ళం మనమే తలుపు దగ్గరగా నెడితే, తమ కంటే చిన్న వాళ్ళైన భరద్వాజ, భ్రమర 'పెళ్ళయి పదిహేనేళ్ళు పైగా అయినా వీళ్ళకింత యావేమిటా' అని అనుకుంటారంది. ఒక్కరోజు శృంగారోపవాసం చేస్తే కొంపేమీ మునగదంటూ భర్తని వారించింది.

అలవాటుపడ్డ ప్రాణం కదా అతని ప్రాణం ఆమె చుట్టే కొట్టుమిట్టాడుతోంది. అనుమతి లభిస్తే ఆమెకు, గాలి కూడా చొరబడలేనంతగా దగ్గర కావాలన్న తలపుతో తలమునకలవుతోంది.

### ఆ గదిలో

''అక్కాబావా ఏమైనా అనుకుంటారండీ!''

భ్రమర గొంతులోని తమకం భరద్వాజ గొంతుతో మమేకం అవుతూండగా భరద్వాజ తెగించాడు. అతనిలో ఎన్నడూ లేని ఆ తెగింపునకు ఆమె ఆశ్చర్యపోయింది. ఆహ్వానం పలికింది. ఆహా ఓహోల పర్వం మొదలైంది. ఆ అమృత ఘడియల ముహూర్తం ఆసన్నమైంది. ఆమె బెరుకు బెరుకుగానే సహకరిస్తున్నా, అతనిలో శృంగారపు సరిగమలు గమకాలు సరిగానే పలికాయి.

### ఈ గదిలో

''ఇది మీకేమైనా పద్ధతిగా అనిపిస్తోందా? మన కంటే చిన్నవాళ్ళు వాళ్ళే బుద్ధిగా నిద్రోతున్నారు. ముందు ఇది చెప్పండి. నా శరీరంలో ఇంతవరకూ మీరు చూడని కొత్త ప్రదేశం అణువంతైనా ఉందా?'' సుశీల మొగుణ్ణి ఉత్తుత్తిగా దబాయిస్తోంది.

కమలాకర్ ఆమెను వినిపించుకునే స్థితిలో లేడు. ఆమె చేత 'సై' అనిపించుకునే ప్రయత్నంలో ఉన్నాడు.

''లేచి వేయమంటే గది తలుపులు వేస్తాను. వలపు తలపుల తలుపులు మాత్రం దయచేసి మూయకు ప్రాణసఖీ!'' అని బతిమాలుకుంటున్నాడు.

భర్తతో మమేకం కావాలనీ, శృంగార సామ్రాజ్యపు సరిహద్దుల్ని చెరిపేయాలనీ ఆమెకూ ఉంది. ఈ ఘడియ గడిస్తే మరో ఇరవై నాలుగు గంటలకు పైగా అతనికి దగ్గరగా చేరటం కుదరదన్న ఆలోచనా ఉంది.

కానీ పక్కగదిలో చెల్లెలు, మరిది.

మరిది మరీ మొహమాటస్థుడు. చెల్లెలు మహా మొండిది.

మరిదిని తలుచుకుంటే జాలీ, చెల్లెల్ని తలుచుకుంటే రవంత కోపమూ కలిగాయామెకు. తమ శృంగారపు సెగలూ, తన నయగారపు నిట్టూర్పులూ తన చెల్లెలిలో శృంగార భావనలు రేపుతాయేమోనన్న ఆలోచన రావటంతో భర్తకు దగ్గరగా జరిగింది. మరింత దగ్గరగా ఒరిగింది.

### ఆ గదిలో

ఆ సెగల్నీ, నిట్టూర్పుల్నీ వినిపించుకునే స్థితిలో లేదు భ్రమర. భర్తను వీలైనంత దగ్గరగా తీసుకోవాలన్న ప్రయత్నంలో ఉంది. ఆ ప్రయత్నంలో ఆమె శరీరం చెమటతో తడిసిపోయింది. ఆమె శరీరంపైన దుస్తులు తడిసి ముద్దయిపోయాయి.

### ఈ గదిలో

సుశీల కాస్త మెత్తబడటంతో కమలాకర్ ఆమెపై తన పెత్తనం చెలాయించాడు. ఫలితం ఆమె ఒళ్ళు హూనమైపోయింది. ఒక మహాసామ్రాజ్యాన్ని జయించిన చక్రవర్తిలా ఆమె అధరాలపైనేగాక మొహం నిండుగా తన చుంబనాల అక్షౌహిణిని మోహరింపజేసాడు. ఆమె నుదుటి తిలకం అతని నుదుటంతా పరుచుకుంది. అరమోడ్పు కన్నులతో పవళించిన శృంగారాధిదేవతలా ఉందావెం ఆ క్షణంలో.

అప్రయత్నంగా ఉన్నట్టుండి ఆమె దృష్టి తలుపు మీదకు మరలింది. తలుపు మూసుకుని ఉంది. వలపు తలుపులతో అప్పటిదాకా దోబూచులాడిన ఆ తలుపును మూసినదెవరా అని ఆమె ఆలోచనలో పడింది.

★ ★ ★

తలుపును, తలపుల్ని మూస్తూ, తీస్తూ చిత్రంగా ప్రవర్తించిన గాలి నవ్వుకుంది. ఆ నవ్వు ఆ దంపతుల ద్వయపు మనసుల్లో ప్రతిధ్వనించింది రాగంలా! శృంగారోల్లాస రసభావంలా!

☆



## దైవభక్తి

**విపత్కరమైన పరిస్థితులెదురైనప్పుడు దేవుడిని ప్రార్థించి స్వాంతన పొందుతారు జనం. సినిమాల్లో నటిస్తూ ఎంతో బిజీగా ఉండే తారలు కూడా అప్పుడప్పుడు క్రమం తప్పకుండా దైవదర్శనం చేసుకుంటూ ఉంటారు. శిల్పాషెట్టి ప్రతి ఏడాదీ తిరుపతి వెళ్ళి ఆ తిరుమలేశుని దర్శించుకోవడం ఆనవాయితీగా జరుగుతోంది. ఈమధ్య అసలే సమస్యలు మధ్య చిక్కుకుని ఉక్కిరిబిక్కిరి అవుతోన్న శిల్పా తిరుపతి వెళ్లొచ్చింది. 'నాకు దైవభక్తి మీద నమ్మకం ఉంది. దేవుడంటే నాకెంతో ప్రేమ' అంటోంది. అందుకేనేమో 'దిక్కుల్లో మొదటిది తూర్పు దిక్కు...దిక్కులేనివాళ్ళకు దేవుడే దిక్కు' అని ఎవరో సినీకవి రాశాడు. ఆ పాటలో ఎంత అర్థం ఉందో ఇలాంటి ఘటనలు చదివినప్పుడు మనకర్థమవుతుంది.**